# బీఆర్‌ఎస్‌తోనే సింగరేణికి మనుగడ

- వారసత్వ ఉద్యోగాలు తిరిగి తెచ్చిన ఘనత కేసీఆర్‌దే..
- బీజేపీ, కాంగ్రెస్‌లు చేసిందేమీ లేదు
- లాభాల్లో వాటా 32శాతం పెంచిన సీఎం
- కార్మికులకు డబుల్ బెడ్‌రూం క్వార్టర్లు
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- భూపాలపల్లిలోని వెయ్యి క్వార్టర్లలో ఇంటింటా ప్రచారం



వెయ్యి క్వార్టర్లలో ఇంటింటికి వెళ్లి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 13(నమస్తే తెలంగాణ) : బీఆర్‌ఎస్‌తోనే సింగరేణి సంస్థకు మనుగడకు ఉంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం భూపాలపల్లిలోని వెయ్యి క్వార్టర్లలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) బ్రాంచి ఉపాధ్యక్షులు బడితెల సమ్మయ్య ఆధ్వర్యంలో గండ్ర ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వారాంతపు సంతలో కూరగాయల వ్యాపారులతో మాట్లాడుతూ ఓట్లు అభ్యర్థించారు. అనంతరం క్వార్టర్లలో ఉన్న సింగరేణి కార్మికుల ఇండ్లకు వెళ్లి బీఆర్‌ఎస్ కల్పించిన హక్కులను వివరించారు. ముఖ్యంగా జాతీయ పార్టీలు, వాటి అనుబంధ కార్మిక సంఘాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాల హక్కును సీఎం కేసీఆర్ పట్టుబట్టి మరీ సాధించారని, దీంతో కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు లభించాయన్నారు. అనారోగ్య కారణాలతో కార్మికుడు ఉద్యోగ విరమణ పొందగా వారి స్థానంలో కుమారులకు ఉద్యోగాలు ఇప్పించినట్లు చెప్పారు. సింగరేణి సంస్థలో జాతీయ కార్మిక సంఘాలు హరించిన వారసత్వ ఉద్యోగాల హక్కును సీఎం కేసీఆర్ కారుణ్య నియామకాల పేరుతో తిరిగి సాధించి వేలాది మంది కార్మికుల పిల్లలకు దారి చూపించారన్నారు. తండ్రి ఉద్యోగాన్ని కుమారుడికి లేదా కుమార్తెకు ఇప్పిస్తూ ఆ కుటుంబం భవిష్యత్తుకు భరోసా కల్పించిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. కేసీఆర్ నిర్ణయాలతో సింగరేణి సంస్థ లాభాల బాటలో ఉందన్నారు. కార్మికులకు ఎలాంటి కష్టం వచ్చినా ముందున్నానని, గనిలో కార్మికుడు చిక్కుకుని మృతిచెందగా సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను దగ్గరుండి వేగవంతం చేయించి మృతుల కుటుంబాలకు ఓదార్పునిచ్చానన్నారు. భూపాలపల్లిలో సింగరేణి సంస్థ కార్యకలాపాలతోనే జిల్లాగా ఎదిగిందన్నారు. గడిచిన పదేళ్లలో కార్మికులకు అనేక హక్కులు సాధించి పెట్టినట్లు గండ్ర తెలిపారు. 16శాతం ఉన్న లాభాల వాటాను సీఎం కేసీఆర్ 32 శాతానికి పెంచారని, కార్మికుల నివాస సౌకర్యార్థం డబుల్‌బెడ్ రూం క్వార్టర్లను నిర్మించి ఇచ్చారన్నారు. గైర్హాజర్‌తో ఉద్యోగం పోగొట్టుకున్న కార్మికుల సమస్యను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం చేశామని, మరికొందరి సమస్య పెండింగ్‌లో ఉందని, వారికి సైతం తాను గెలవగానే ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటానన్నారు. మరోమారు అవకాశం ఇస్తే కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందుంటానని, ఏకష్టం వచ్చినా అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని కార్మికులను కోరారు. నాతో కాని పనులను కేసీఆర్ దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరిస్తానని విన్నవించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేశ్, టీబీజకేఎస్ నాయకులు మల్లారెడ్డి, కనుకయ్య, సదానందం, రత్నం సమ్మిరెడ్డి, కొలిపాక నర్సింగరావు, కుమారస్వామి, దేవరకొండ మధు, చక్రపాణి, నలిగేటి రమేశ్, లక్కాకుల శ్రీను, సురేష్, గౌరిపతిశర్మ, చిలువేరు కుమార్, నరెడ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



తాటి కృష్ణను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి హరీశ్‌రావు

## బీఆర్‌ఎస్‌లో చేరిన తాటి కృష్ణ

**పార్టీలోకి ఆహ్వానించిన మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు**

మంగపేట, నవంబర్ 13 : మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చ అధికార ప్రతినిధి తాటి కృష్ణ వివిధ మండలాలకు చెందిన నాయకులు 300 మందితో ఆదివారం మంత్రులు కేటీఆర్, తన్నీరు హరీశ్‌రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, రోడ్డు భవనాల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రులు వారికి గులాబీ కండువాలు పార్టీలోకి ఆహ్వానించారు. తాటి కృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో చేసిన అభివృద్ధి నచ్చి బీఆర్‌ఎస్‌లో చేరినట్లు చెప్పారు. ములుగు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మంగపేట మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, రైతు సేవా సహకార సంఘం చైర్మన్ తోట రమేశ్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు పచ్చ శేషగిరిరావు, జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్‌రావు, వాలీబాబా, మాజీ జడ్పీటీసీ సిద్ధంశెట్టి వైకుంఠం, మండల నాయకులు, ఇంతియాజ్ భుట్టో, చిట్టిమల్ల సమ్మయ్య, యూనుస్, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.


స్విచ్ ఆన్ చేసి మోటర్‌తో నీటిని బయటకు పంపుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధు

## కాంగ్రెస్ కావాలా..? 24 గంటల కరెంట్ కావాలా..?

- ఏది కావాలో ప్రజలు తేల్చుకోవాలి
- ఆలోచించి ఓటేయాలి..
- మంథని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

మంథని రూరల్, నవంబర్ 13: బీఆర్‌ఎస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిందని..విప్లవాత్మక నిర్ణయాలతో రాష్ట్రంలో ఎక్కడ చూసినా పచ్చటి వాతవరణం దర్శనమిస్తోందని.. వరి సిరులు కురిపిస్తూ రైతన్నల మొఖాల్లో సంతోషం కనిపిస్తుందని.. వీటిని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి కండ్లోర్వక ఉచిత విద్యుత్‌పై కారుకూతలు కూస్తున్నరని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ఘాటుగా విమర్శించారు. టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గతంలో అమెరికాలో, తాజాగా రాష్ట్రంలో సైతం 24గంటల ఉచిత విద్యుత్ పైన చేస్తున్న తప్పుడు ప్రచారాలపై ఆయన స్పందించారు. మండలంలోని నాగారం గ్రామంలోని వరి పొలం వద్దకు వెళ్లి 24గంటల కరెంటు పని తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పొలంలోని బోరును ఆన్ చేసి మోటరు పోస్తున్న తీరును పరిశీలించడంతో పాటు సాగుకు సరిపడా నీరు, కరెంటు అందుతుందా..లేదా..? అని రైతులనే స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 75ఏండ్ల స్వాతంత్ర్యంలో ఎక్కువ ఏండ్లు దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించింది కాంగ్రెస్సే కదా.. మరి ఆ సమయంలో 3గంటల కరెంటుతో వ్యవసాయరంగం ఎందుకు ఇంత అభివృద్ధి చెందలేదో చెప్పాలన్నారు. ప్రస్తుతం తెలంగాణలో ఎక్కడికి వెళ్లిన, ఏ సమయంలో వెళ్లిన కరెంటు లేకుండా ఉన్న ఊరు లేదన్నారు. ప్రతి వ్యవసాయ బోరుకు 24గంటల పాటు రైతులకు కరెంటు అందుబాటులో ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్లీ మనకు చీకటి రోజులు తప్పవన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా..

- మాయమాటలు చెప్పే కాంగ్రెస్‌ను నమ్మొద్దు
- గెలువగానే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి
- మంగపేట, కన్నాయిగూడెం మండలాల్లో విస్తృత ప్రచారం
- బతుకమ్మలు, పూలమాలలతో ఘనస్వాగతం పలికిన పల్లెజనం

మంగపేట/ కన్నాయిగూడెం, నవంబర్ 13 : అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి ఓటు వేసి గెలిపిస్తే పల్లెలను మరింత అభివృద్ధి చేస్తానని ములుగు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి హామీ ఇచ్చారు. సోమవారం మంగపేట మండలంలోని నర్సింహసాగర్, పూరేడుపల్లి, శనగకుంట, మల్లూరు, కొత్తమల్లూరు, తిమ్మంపేట, చెరుపల్లి, బుచ్చంపేట, ఆదివారం కన్నాయిగూడె మండలం ఐలాపురం, సర్వాయి, చిట్యాల, మల్కపల్లి, భూపతిపూర్ గ్రామాల్లో ఆమె రెండు రోజులు స్థానిక నాయకులతో కలిసి విస్తృత ప్రచారం చేశారు. ముందుగా గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించి ప్రచారాన్ని ప్రారంభించగా స్థానిక మహిళలు, పార్టీ శ్రేణులు బతుకమ్మలు, పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. గ్రామాల్లో నాగజ్యోతి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. ప్రస్తుత ఎన్నికల సందర్భంగా బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను గెలిచిన వెంటనే అమలు చేస్తామని తెలిపారు. పోరాట నేపథ్య కుటుంబం నుంచి వచ్చిన తనకు పల్లెల్లోని నిరుపేదల కష్టాలు ఏంటో తెలుసన్నారు. మంగపేటను మోడల్ మండలంగా తీర్చిదిద్దుతానన్నారు. సీఎం కేసీఆర్ రైతులు 24 గంటల కరెంటు ఇస్తుంటే ఓర్వలేని రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ గెలిస్తే మూడు గంటలు ఇస్తామంటున్నాడని, ఆ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. సీతక్క ఎమ్మెల్యేగా గెలిచి అభివృద్ధి పనులు చేపట్టకుండా అడ్డుకోవడం, ఇక్కడి ప్రాంత ప్రజలు, గిరిజనులను నమ్మించి మోసంచేసిన విషయం అందరికీ తెలుసన్నారు. ఇప్పుడు మాయ మాటలతో మళ్లీ ఓట్లకోసం వస్తున్నదని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారన్నారు. సర్వాయికి బ్రిడ్జి పూర్తయిందని, ఊట్టం నుంచి ఐలాపూర్ వరకు రూ.39 లక్షలతో రోడ్డు మంజూరైనట్లు తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుల మెడకు ఉరితాడు తప్ప ఏమీ మిగలదన్నారు. ప్రచారంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, పార్టీ మంగపేట మండల కమిటీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మల్లూరు దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, మండల మాజీ అధ్యక్షుడు కుంట ఏడుకొండలు, కొమరం ధనలక్ష్మి, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్‌యాదవ్, సోయం ఈశ్వర్, ఎగ్గడి అర్జున్, రావుల రమణ, బాలకృష్ణ, చిట్టిమల్ల సమ్మయ్య, యూనుస్, రేసు రమేశ్, రాజ్‌కుమార్, వినోద్‌కుమార్, కేశవులు, లవణ్, సతీశ్, గొడుగు నరేశ్, వెంకటేష్, రాంబాబు, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరి, విష్ణు, కిశోర్, సందీప్, జగదీష్, గంగరాజు, పార్టీ కన్నాయిగూడెం మండలాధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య, సీనియర్ నాయకులు, ఎంపీటీసీ ఆలం నర్సక్క, రాంబాబు, గ్రామకమిటీ అధ్యక్షులు, పలువురు సర్పంచులు, పార్టీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.


కన్నాయిగూడెం : గిరిజనులతో కలిసి నృత్యం చేస్తున్న బడే నాగజ్యోతి


మంగపేట : నర్సింహసాగర్‌లో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి నాగజ్యోతి